
సాక్షి శ్రీకాకుళం

మంగళవారం। 4। ఏప్రిల్। 2023



కడుపునిండా గోరుముద్ద

జగనన్న గోరుముద్ద మరింత రుచికరమైంది. రాగిజావ కూడా మెనూలో చేర్చారు.

- 8లో




1 నుంచి క్రీడా శిక్షణ శిబిరాలు

మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. 50 కేంద్రాలను ఎంపిక చేశారు.

- 8లో

శ్రీకాకుళం జిల్లా ఉష్ణోగ్రతలు

మండలం	కనిష్ఠం	గరిష్ఠం			
ఆమదాలవలస	35°	23°	పాతపట్నం	34°	24°
ఇచ్ఛాపురం	35°	23°	రణస్థలం	34°	22°
పలాస	33°	22°	కొత్తూరు	32°	21°
టెక్కలి	35°	23°	నరసన్నపేట	32°	22°
			శ్రీకాకుళం	34°	22°



న్యూస్‌రీల్

24 నుంచి వేసవి తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: ఈ నెల 24 నుంచి జూన్ 10 వరకు వేసవి శిక్షణ తరగతులు సంప్రదాయం కూచిపూడి గురుకులం, కల్లేపల్లిలో జరుగుతాయని డైరెక్టర్ స్వాతీసోమనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. కూచిపూడి నృత్యం, కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూరప్రాంత విద్యార్థులకు భోజనం, వసతి, బస్సు సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. వివరాల కోసం 9440681083, 7731909837 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఏపీపీఎస్సీ గ్రేడ్-4 పరీక్ష నేడు



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఓ రాజేశ్వరి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్(గ్రేడ్-4) తుది పరీక్ష మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె చాంబరులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ (గ్రేడ్ - 4) తుది పరీక్ష జరగనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా జరిగే ఈ పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆమె వివరించారు.

పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లపై అసహనం



పరీక్ష కేంద్రం నిర్వహణపై అసహనం వ్యక్తం చేస్తున్న డాక్టర్ గొండు సీతారాం

పొందూరు: పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అసహనం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం కేంద్రాన్ని పరిశీలించి ఫ్యాన్లు, మంచినీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేకపోవడాన్ని గుర్తించారు. జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే అన్ని తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, అన్ని సదుపాయాలు కల్పించాలని కమిషన్ ఆదేశాలు జారీచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లోలుగు కేజీబీవీని సందర్శించారు.

సిక్కోలు యువకుడికి రష్యా డాక్టరేట్



ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

సరుబుజ్జిలి: సిక్కోలు యువకుడు రష్యన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన సీపాన ప్రవీణ్‌కుమార్ రష్యా ఎకత్రినేబర్గ్ సిటీలోని యూరల్ ఫెడరల్ యూనివర్సిటీలో సీనియర్ సైంటిస్ట్, రీసెర్చ్ ఇంజినీర్‌గా రష్యా ప్రభుత్వ నిధులతో నాలుగేళ్ల పరిశోధన చేసి డాక్టరేట్ పొందాడు. ప్రవీణ్‌కుమార్ తండ్రి సీపాన వరాహ నర్సింహం ఆర్మీలో మేజర్‌గా పనిచేసి రిటైరయ్యారు. తల్లి లక్ష్మి గృహిణి. ప్రవీణ్ ప్రాథమిక విద్యను శ్రీకాకుళంలోని సన్ పబ్లిక్ స్కూల్‌లో పూర్తి చేశారు. ఖరగ్‌పూర్ ఐఐటీలో క్రయోజెనిక్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ చేశారు. అనంతరం రష్యా వెళ్లారు. న్యూక్లియర్, థర్మల్, పవర్ ఎనర్జీ రిలేటెడ్ టెక్నాలజీపై ప్రవీణ్ చేస్తున్న పరిశోధనలు అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు పొందాయి. 2022-23కు గాను రష్యా ప్ర భుత్వం ప్రెసిడెంట్ స్కాలర్ అవార్డుతో యువకుడి ని సత్కరించింది. ఈ సందర్భంగా ప్రవీణ్ స్పందిస్తూ.. పరిశోధనలపై ఇష్టంతోనే ప్రభుత్వ ఉద్యోగాన్ని కాదనుకుని ఇటువైపు వచ్చానని చెప్పాడు. శాస్త్రవేత్తగా భారత దేశ ఖ్యాతిని మరింత ముందుకు తీసుకువెళ్తానని తెలిపాడు.

సంక్షోభాన్ని గెలిచిన స్వావలంబన



డీసీసీబీ ప్రధాన కార్యాలయం

- లాభాల బాటలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు
- రూ.2067 కోట్లకు చేరిన డీసీసీబీ వ్యాపారం
- మరో 11 కొత్త బ్రాంచీల ఏర్పాటుకు సన్నాహాలు
- పీఏసీఎస్‌లలో పూర్తిస్థాయి కంప్యూటరీకరణ



2019 నాటికి డీసీసీబీ టర్నోవర్ రూ.1071.36కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.2067.18 కోట్లకు పెరిగింది.

గతంలో రూ.4.19 కోట్లు లాభం రాగా ప్రస్తుతం రూ.18.73కోట్లకు పెరిగింది.

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: వినూత్న సంస్కరణలు, సమర్థవంతమైన నిర్వహణ, మెండుగా డిపాజిట్ల సేకరణ, అన్నదాతలకు రుణాల వితరణతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) లాభాల బాటలో నడుస్తోంది. ప్రభుత్వం ఇస్తున్న చేయూతతో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సహకార బ్యాంకు దినదిన ప్రవర్ధమానంగా బలపడుతోంది.

తండ్రీ కొడుకుల 'సహకారం'తో..

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంకు ముందు డీసీసీబీలు సంక్షోభంలో కూరుకుపోయి ఉండేవి. ఆర్థిక సమస్యలతో రైతులు సైతం బ్యాంకుపై నమ్మకాన్ని వదిలేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్ నాబార్డుతో సంప్రదింపులు చేసి, ఆప్కాబ్‌ను పటిష్టం చేసి, డీసీసీబీలను బలోపేతం చేశారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం బ్యాంకు ఇచ్చే రుణాల్లో 9శాతం షేర్ క్యాపిటల్ కింద ఉండాలి. అలా లేకపోతే డీసీసీబీ లావాదేవీలు జరపడానికి అనుమతి లేదు. ఆ సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.25కోట్లు ఇచ్చి డీసీసీబీకి ఊపిరి పోశారు. దీంతో డీసీసీబీ గాడిన పడింది. ఆ తర్వాత మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ బ్యాంకులకు సత్తువ పెరిగింది. ఒక్కో డీసీసీబీకి రూ.20కోట్లు చొప్పున షేర్ క్యాపిటల్ కింద ఇచ్చారు. దీంతో డీసీసీబీలకు ఆక్సిజన్ అందించినట్టయింది. ఆ ఉత్సాహం, చేయూతతో డీసీసీబీ ఆర్థికంగా ప్రగతి సాధిస్తూ లాభాల బాటలో పయనిస్తోంది.

అనేక రుణ సదుపాయాలు

- డీసీసీబీ గతంలో పంట, బంగారు రుణాలకు మాత్రమే పరిమితమయ్యేది. ఇప్పుడు దాని పరిధి విస్తృతమైంది.
- క్రాప్ రుణాల కింద లక్షా 18వేల మంది రైతులకు రూ.800కోట్ల మేర అందించింది. ఆప్కాబ్ నుంచి 5శాతం వడ్డీకి రుణం తీసుకోగా పీఏసీఎస్‌లకు 5.75శాతంకే ఇచ్చి, వాటి ద్వారా రైతులకు 7శాతం వడ్డీతో పీఏసీఎస్‌ల ద్వారా రుణాలిస్తోంది. బంగారు రుణాలను అత్యధికంగా రూ. 15 లక్షల వరకు ఇస్తోంది.
- ఇప్పటివరకు రూ.317.89 కోట్లను బంగారు రుణాల కింద అందజేసింది.
- స్వయం సహాయక సంఘాల్లో ఉన్న రైతులకు రూ.32కోట్ల మేర రుణాలు అందించింది.
- కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లుగా ఏర్పడిన 363 రైతు సంఘాలకు రూ.19.20కోట్ల విలువైన ట్రాక్టర్లు, హార్వెస్టింగ్ యూనిట్లు అందజేసింది.



ప్రగతి ఇలా..

	2019 (రూ.కోట్లలో)	2023 (రూ.కోట్లలో)	పెరుగుదల ▲ (రూ.కోట్లలో)
షేర్ క్యాపిటల్ అండ్ రిజర్వ్	103.77	184.38	80.61 ▲
డిపాజిట్లు	347.47	451.28	103.81 ▲
ఆప్కాబ్ నుంచి తీసుకున్న అప్పు	438.69	1353.51	914.82 ▲
లాభం	4.18	18.72	14.53 ▲
వ్యాపారం	1071.36	2067.18	995.81 ▲
పెట్టుబడులు	137.85	360.18	222.32 ▲
రుణాలు, అడ్వాన్సులు	723.89	1615.90	892.00 ▲
ఎన్పీఏ(రాని బాకీల శాతం)	3.52	2.51	

అద్భుత ఫలితాలు..



మేము వచ్చాక డీసీసీబీ ఆర్థిక ప్రగతి బాగా మెరుగు పడింది. ఆప్కాబ్ నుంచి రుణాలు తీసుకున్న దగ్గరి నుంచి రైతులకు రుణాలిచ్చే వరకు మంచి ఫలితాలు సాధించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు రుణాలిచ్చాం. మంచి లాభాలు కూడా సాధించాం. మొండి బకాయిల వసూలు విషయంలో సీరియస్‌గా వ్యవహరించడంతో అవి తగ్గాయి. డిపాజిట్లు భారీగా పెరిగాయంటే మేము అందిస్తున్న సేవలు, కల్పించిన నమ్మకమే కారణం. సీఈఓ వరప్రసాద్, మిగతా అధికారులు, ఉద్యోగుల సహకారంతో డీసీసీబీ ఆర్థికంగా బలపడింది. భవిష్యత్‌లో సొంత కాళ్లపై నిలబడేలా తయారవుతుంది.

– కరిమి రాజేశ్వరరావు, చైర్మన్, డీసీసీబీ

- 128 మందికి రూ.15.51కోట్ల మేర హౌసింగ్ రుణాలిచ్చింది.
- ఎడ్యుకేషన్ లోన్ కింద 15 మందికి రూ.25లక్షల చొప్పున రైతుల పిల్లలకు ఇచ్చింది.
- స్వయం ఉపాధి స్కీమ్ కింద 300మంది రైతులకు 35శాతం సబ్సిడీ రుణాలిచ్చింది.
- షార్ట్ టెర్మ్, ఇతరుల కింద 3050 మందికి రూ.273.52కోట్ల రుణమిచ్చింది.
- లాంగ్ టెర్మ్ కింద 332 మందికి రూ. 66.50కోట్ల రుణాలిచ్చింది.
- ఎస్ఎఫ్ఎస్ కింద 93 మందికి రూ.26.01కోట్ల మేర రుణ సాయం చేసింది.

అందుబాటులోకి మరిన్ని శాఖలు

రైతులకు సహకార సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు త్వరలోనే మరో 11సహకార బ్యాంకు బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. రిజర్వ్ బ్యాంకు అనుమతి కూడా వచ్చింది. దీంతో భామిని, సీతంపేట మినహా అన్నిచోట్ల సహకార బ్యాంకు బ్రాంచిలున్నట్టు అవుతుంది. జిల్లాలో ఉన్న 40 సంఘాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు. సంఘాలన్నీ హెచ్‌ఆర్‌సీ పాలసీ కింద తీసుకువచ్చారు. త్వరలోనే సహకార బ్యాంకు, పీఏసీఎస్‌లలో గూగుల్‌పే, ఫోన్‌పే, యూపీఐ సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాలకొండ, రాజాం, సారవకోట, వీరఘట్టం, కోటబొమ్మాళి బ్రాంచిలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. ఖాళీగా ఉన్న 36 పోస్టులను భర్తీ చేయనున్నారు.

● తొలిరోజు పింఛన్లు 47,904



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో పింఛన్ల పంపిణీ సోమవారం మొదలైంది. బ్యాంకు సెలవుల కారణంగా ఈ నెల రెండు రోజులు ఆలస్యంగా పంపిణీ జరిగింది. తొలిరోజు 3,14,982 మందికి గాను 47,904 మందికి పింఛన్లు అందించారు. చిత్రంలో శ్రీకాకుళం నగరంలోని 31వ డివిజన్‌లో లబ్ధిదారు బలివాడ లక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పావని.

పక్కాగా.. పకడ్బందీగా



శ్రీకాకుళంలోని ఓ పరీక్షా కేంద్రంలోకి వస్తున్న విద్యార్థిని

- జిల్లా వ్యాప్తంగా 149 కేంద్రాల్లో ప్రారంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షలు
- తొలిరోజు 147 మంది గైర్హాజరు

శ్రీకాకుళం న్యూకాలనీ: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 149 పరీక్ష కేంద్రాల్లో ఉదయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు విద్యార్థులు పరీక్ష రాశారు. తొలిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్‌కు జిల్లా వ్యాప్తంగా 29,006 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28,859 మంది పరీక్ష రాశారు. వివిధ కారణాలతో 147 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని అధికారులు స్పష్టంచేశారు.

పక్కాగా 144 సెక్షన్ అమలు..

పదో తరగతి పరీక్షల్లో పోలీసులు 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలోకి ఎవరినీ అనుమతించలేదు. విద్యార్థులను సైతం కేంద్రాల్లోకి ప్రవేశించేటప్పుడు నిశితంగా పరిశీలించారు. అలాగే పరీక్ష కేంద్రాలకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లతో సహా డీఓలు, కస్టోడియన్లు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్‌లు, తనిఖీ బృందాలు, చివరకు అధికారులు పోలీసులు, మెడికల్ సిబ్బంది ఫోన్లను సైతం పరీక్ష కేంద్రాల లోపలకు అనుమతించలేదు. జిల్లాలో చాలా చోట్ల విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్లను చూపించి ఆర్టీసీ బస్సుల్లో కేంద్రాలకు చేరుకున్నారు.

● పరీక్ష కేంద్రాల పరిశీలన

శ్రీకాకుళం క్రైమ్ : టెన్త్ విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలని ఎస్పీ జీఆర్ రాధిక సూచించారు. ఆమె సోమవారం శ్రీకాకుళంలోని ఇలిసిపురం ఆర్సీఎం లయోలా, హడ్కో కాలనీ మున్సిపల్ హైస్కూల్, బలగ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లకు పలు సూచనలు అందించడమే కాక బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.



శ్రీకాకుళంలోని మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించిన ఎస్పీ రాధిక

● విస్తృతంగా తనిఖీలు

ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఎస్పీ జీఆర్ రాధిక పలు కేంద్రాలను సందర్శించారు. జిల్లా పరిశీలకులు, సమగ్రశిక్ష రాష్ట్ర జేడీ ఆర్.విజయ్‌భాస్కర్ జిల్లాలోని గార, అంపోలు, శ్రీకూర్మం, కళింగపట్నం పాఠశాలల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే డీఈఓ గార పగడాలమ్మ జీహెచ్‌స్కూల్ ఎచ్చెర్ల, ఏపీఎంఎస్ రణస్థలం, జెడ్పీహెచ్‌స్కూల్ జెఆర్ పురం, ఎచ్చెర్ల కేశవరెడ్డి కేంద్రాలను తనిఖీ చేశారు. సమగ్రశిక్ష ఏపీసీ డాక్టర్ రోణంకి జయప్రకాష్ జిల్లాలోని పలు కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్లు, డీవైఈఓలు, ఇతర అధికారులు పలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సీ-సెంటర్లుగా ఉన్న 65 కేంద్రాలపై అధికారులు ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ ఆలీఖాన్ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లతో పాటు, హెల్ప్‌లైన్ కేంద్రం వద్ద పర్యవేక్షించారు.



శ్రీకాకుళంలోని పరీక్ష కేంద్రం వద్ద రూమ్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



శ్రీకాకుళంలోని ఓ పరీక్ష కేంద్రంలోపలికి విద్యార్థిని తీసుకొస్తున్న పోలీసు



కోటబొమ్మాళి: దివ్యాంగ విద్యార్థిని పరీక్ష కోసం తీసుకువస్తూ..



సారవకోట: పరీక్ష కేంద్రంలో విద్యార్థులు

స్పందనకు 193 వినతులు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్పందనలో సమస్య చెప్పుకున్న వారికి సంతృప్తికరమైన పరిష్కారం చూపించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఉప కలెక్టర్ జయదేవి, కొవ్వాడ ఎస్‌డీసీ మురళీకృష్ణ కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుతాం దరఖాస్తులపై అడిట్ చేయాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. ఏపీ సేవ పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో 193 మంది అర్జీదారులు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఆరోగ్యశ్రీ బుక్‌లెట్ ఆవిష్కరణ



మాన్యువల్ బుక్‌లెట్లను ఆవిష్కరించిన కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో ఉన్న ఆరోగ్య మిత్రలకు, సచివాలయ ఏఎన్ఎంలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల నూతన వివరాలు, విధానాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రూపొందించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్‌లెట్లను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆవిష్కరించారు. జిల్లాలో సచివాలయం ఏఎన్ఎంలకు, ఆరోగ్య మిత్రలకు ఈ బుక్లెట్లను ఆరోగ్యశ్రీ టీం లీడర్ల ద్వారా అందజేస్తామన్నారు. వివరాలను నిశితంగా గమనించి ప్రజలకు ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త పి.ప్రకాశ రావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ మీనాక్షి, డీసీహెచ్ఎస్ భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్పీ స్పందనకు 46 వినతులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : ప్రజల సమస్యల పరిష్కారానికే స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ జీఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 46 వినతులు అందాయి. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను త్వరితగతంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ టీపీ విఠలేశ్వరరావు పాల్గొన్నారు.

'ఓపెన్ స్కూల్' పరీక్షలు ఆరంభం

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా మొదలైన పది, ఇంటర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఓపెన్ స్కూల్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 6 కేంద్రాల్లో జరిగిన ఓపెన్ టెన్త్ పరీక్షలకు 894 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 114 మంది గైర్హాజరయ్యారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 7 కేంద్రాల్లో జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 121 మంది గైర్హాజరయ్యారు.

● మరణంలోనూ వీడని స్నేహం



మండలంలోని నిమ్మాడలో ఆదివారం వంశధార కాలువలో ప్రమాదవశాత్తు మునిగి కాలెపు నాగరాజు, కుమారుడు తులసీరాజుతో పాటు నాగరాజు స్నేహితుడు వెంకటరమణ చనిపోయారు. కుమారుడి ప్రాణాలు కాపాడేందుకు నాగరాజు కాలువలోకి దూకగా.. స్నేహితుడిని, అతడి కొడుకును రక్షించేందుకు వెంకటరమణ నీటిలోకి దిగారు. కానీ దురదృష్టవశాత్తూ ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలు బయటకు తీస్తున్న సమయంలో నాగరాజు, వెంకటరమణ ఒకరి చేతిని మరొకరు గట్టిగా పట్టుకుని ఉండడం కనిపించింది. ఎప్పటి నుంచో స్నేహితులుగా ఉన్న వీరు మరణంలోనూ కలిసే ఉండడం చూపరులను కంట తడి పెట్టించింది. నాగరాజు స్వస్థలం పైడిభీమవరం కాగా, నిమ్మాడలోని అత్తవారింట్లో ఉంటున్నారు. వెంకటరమణ స్వస్థలం మన్యం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేట, ఈయన భార్య గతంలో చనిపోగా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాలకు సోమవారం కోటబొమ్మాళి ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందజేశామని ఎస్ఐ షేక్ మహ్మద్ అలి తెలిపారు.

– కోటబొమ్మాళి

క్లుప్తంగా

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం కోర్టు ఆవరణలోని అసోసియేషన్ హాల్‌లో సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడుగా డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఉపాధ్యక్షులుగా చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా పి.రాము, కార్యదర్శిగా ఎస్.చిన్నారావు, కోశాధికారిగా ఎ.ఎల్.నారాయణ, క్రీడల కార్యదర్శిగా జి.భాస్కరరావు, గ్రంథాలయ కార్యదర్శిగా ఎం.భవానీప్రసాద్, మహిళా ప్రతినిధిగా వి.హరిప్రియలు ప్రమాణ స్వీకరణ చేశారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించి కె.తిరుపతిరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు గేదెల వాసుదేవరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బి.ఫాల్గుణరావు, శిష రమేష్, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్టీసీ డీపీటీవో విజయ్‌కుమార్



విజయ్‌కుమార్, డీపీటీవో

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇస్తున్న హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డీపీటీవో ఎ.విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో డ్రైవింగ్ స్కూల్స్ నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా శ్రీకాకుళంలోని స్కూల్ కూడా బాగా నడుస్తోందన్నారు. ఇప్పటివరకు 11 బ్యాచ్‌లు శిక్షణను పూర్తి చేసుకున్నాయన్నారు. తదుపరి బ్యాచ్ ఈనెల రెండో వారంలో ప్రారంభమవుతోందని చెప్పారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు రాబోయే కాలంలో ఆర్టీసీతో పాటు ఇతర గవర్నమెంట్ శాఖల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. డ్రైవింగ్ శిక్షణ తీసుకోవాలనుకునే వారు 99630 91999, 73829 21920 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

'న్యాయ పోరాటం ఫలించింది'



మాట్లాడుతున్న సొసైటీ సభ్యులు, సినీ నిర్మాత ప్రకాశ్ తదితరులు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆనుకుని ఉన్న జగద్ధాత్రి స్వర్ణకారుల సంఘం స్థలం హక్కు విషయంలో తమ న్యాయ పోరాటం ఫలించిందని ఆ సంఘం ప్రతినిధులు సాతివిల్లి అమ్మాజీరావు, కంచుమోజు మల్లేశ్వరరావు, లక్కోజు విశలేశ్వరరావు తదితరులు తెలిపారు. సంబంధిత స్థలం వద్ద సోమవారం విలేకరులతో మాట్లాడారు. సర్వే నంబర్ 520/1లో 36 సెంట్లు, సర్వే నంబర్ 520/3లో 1.66 సెంట్లు స్థలాన్ని జగద్ధాత్రి స్వర్ణకారుల సొసైటీ పేరుతో 1966 సంవత్సరం నుంచి స్థలం తమ ఆధీనంలో ఉండేదని పేర్కొన్నారు. అయితే కొంతమంది వ్యక్తులు ఈ భూమిని కాజేయాలని చూశారని.. ఇదే సమయంలో సినీ నిర్మాత బలగ ప్రకాశ్ అండగా నిలిచి తమ తరఫున న్యాయ పోరాటం చేశారని వివరించారు. ప్రకాశ్ సాయంతో హైకోర్టు ద్వారా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. రెవెన్యూ అధికారులు ప్రైవేట్ స్థలంగా నివేదిక ఇచ్చారని వారు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చలానాలు చెల్లించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకున్నామన్నారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని 22-1ఈ పరిధి నుంచి మినహాయించాలని కోరారు. సమావేశంలో కొత్తపల్లి రాజేశ్వరితో పాటు సినీ నిర్మాత బలగ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. మరో వైపు టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఈ స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24కే. 10గ్రా.)	59,670-00
బంగారం(22కే. 10గ్రా.)	54,700-00
వెండి (కిలో)	76,000-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹113	₹196	₹ 206

కడుపునిండా గోరుముద్ద



నందిగాం మండలం లఖిదాసుపురం పాఠశాలలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం
- తాజాగా రాగిజావ పంపిణీ
- జగనన్న గోరుముద్దపై ప్రత్యేక పర్యవేక్షణ

టెక్కలి: విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై కూడా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధకనబరుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఎదిగి చక్కటి విద్యనభ్యసించాలంటే వారికి సరైన భోజనం అందజేయానే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్తగా రూపకల్పన చేసిన 'జగనన్న గోరుముద్ద' పథకంతో విద్యార్థులు కడుపు నిండా భోజనం చేస్తున్నారు. పాఠశాల విద్యా వ్యవస్థలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు సోమవారం మొదలుకుని శనివారం వరకు రోజుకొక బలవర్ధకమైన ఆహారాన్ని అందజేస్తున్నారు. తాజాగా మెనూలో రాగి జావను కూడా చేరి పిల్లలకు అందజేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సాదాసీదాగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ నాణ్యత లేని ఆహార పదార్థులతో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఎదురయ్యేవి. అలాగే భోజన పథకం కార్మికులకు సక్రమంగా బిల్లులు అందజేయక వారంతా అప్పులబారిన పడేవారు. ప్రస్తుత ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు లేకుండా జగనన్న గోరుముద్ద పథకం కింద జిల్లాలో 2,572 ప్రభుత్వ పాఠశాలల్లో 1,83,538 మంది విద్యార్థులకు నెలకు సుమారు రూ.6.75 కోట్లు వెచ్చించి నాణ్యమైన పోషకాహారాన్ని అందజేస్తున్నారు. జగనన్న గోరుముద్ద పథకంపై ఉన్నతాధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు.

వంట కార్మికులకు బకాయిల బాధల్లేవు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న వంట కార్మికులకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉండడంతో వారంతా అప్పులబారిన పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో అలాంటి ఇబ్బంల్లేవు. సకాలంలో బిల్లులను విడుదల చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4,779 మంది వంట కార్మికులు పని చేస్తుండగా.. వీరికి గౌరవ వేతనం కింద నెలకు రూ.1.43 కోట్లు చెల్లిస్తున్నారు. వీటితో పాటు గోరుముద్ద పథకానికి అవసరమైన వంట సామిగ్రి కొనుగోలుకు అదనంగా బిల్లులు అందజేస్తున్నారు.

జిల్లాలో జగనన్న గోరుముద్ద పథకాన్ని అందుకుంటున్న విద్యార్థులు

స్థాయి	పాఠశాలలు	విద్యార్థులు
ప్రాథమిక	1907	59,123
ప్రాథమికోన్నత	332	31,234
ఉన్నత	333	93,181

టీడీపీ ప్రభుత్వ హయాంలో భోజనం మెనూ ఇలా..

సోమవారం	అన్నం, సాంబారు
మంగళవారం	అన్నం, చారు, గుడ్డు కూర
బుధవారం	అన్నం, చారు, బంగాళదుంప కూర
గురువారం	అన్నం, చారు, గుడ్డు కూర
శుక్రవారం	అన్నం, చారు, గుడ్డు కూర
శనివారం	అన్నం, సాంబారు, సాధారణ కూర

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జగనన్న గోరుముద్ద మెనూ ఇలా:

సోమవారం	హాట్ పొంగలి, ఉడికించిన కోడిగుడ్డు/కూరగాయల పలావ్, కోడిగుడ్డు కూర, చిక్కి
మంగళవారం	చింతపండు/నిమ్మకాయ పులిహోర, టమాటా పచ్చడి/ దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడి గుడ్డు
బుధవారం	కూరగాయల అన్నం, బంగాళ దుంప కూర్మా, ఉడికించిన కోడి గుడ్డు, చిక్కి
గురువారం	సాంబార్ బాత్, ఉడికించిన కోడి గుడ్డు
శుక్రవారం	అన్నం, ఆకు కూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి
శనివారం	ఆకు కూర అన్నం, పప్పు చారు, తీపి పొంగలి

భోజనాలు ఎంతో బాగుంటున్నాయి



మా పాఠశాలలో రోజుకో రకం భోజనాలు పెడుతున్నారు. గతంలో కంటే ఇప్పుడు భోజనాలు బాగుంటున్నాయి. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సరిచేస్తున్నారు.

–ఓంప్రకాశ్, 9వ తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టెక్కలి

బిల్లుల బకాయిల్లేవు



ఒకప్పుడు మేము వంట చేసిన దానికి సరిగ్గా బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా నెలకు జీతంతో పాటు బిల్లులు సక్రమంగా వచ్చేస్తున్నాయి.

–కె.యశోద, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికురాలు, టెక్కలి

జగనన్న గోరుముద్దపై ప్రత్యేక పర్యవేక్షణ



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి రుచికరంగా పౌష్టికాహారం అందజేసేందుకు జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందజేస్తున్నారు. ఒక వైపు జగనన్న గోరుముద్దతో పాటు రాగి జావను అందజేస్తున్నాం. ఈ పథకంపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నాం.

–జి.పగడాలమ్మ, జిల్లా విద్యా శాఖాధికారి.

మహిళలను మోసం చేసిన చంద్రబాబు



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన

- మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహిళలు, రైతులను టీడీపీ అధ్యక్షుడు మోసం చేశారని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు, మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాగోలులో సోమవారం నిర్వహించిన ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను శతశాతం నెరవేర్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతల్లో మహిళల అకౌంట్లలో డబ్బులు జమ చేశారన్నారు. ఇంటి ఇల్లాలకు ఇంట్లోనే కాకుండా సమాజంలో గౌరవం దక్కాలనే దృక్పథంతోనే మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలు అందిజేస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలంతా పట్టం కట్టాలని కోరారు. ఇంత జనాదారణతో ఆసరా కార్యక్రమాలు జరుగుతుంటే 'ఈనాడు'లో మాత్రం కళ్లకు గంతలు కట్టుకొని కథనాలు రాస్తున్నారని దుయ్యబట్టారు. ధరల విషయం కేంద్రం ఆధీనంలో ఉంటాయని, ధరలు పెరిగిపోయాయని విపక్షాలు చేసే విష ప్రచారాన్ని ఖండించాలన్నారు



మహిళా సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటి జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చారన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు. –కవిటి

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న మాజీ సైనికులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: తమ న్యాయమైన కోరికలు, సమస్యలు పరిష్కరించాలని మాజీ సైనికులు కోరారు. అలాగే పింఛన్ అన్ని ర్యాంకుల వారికి ఒకేలా ఉండేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాజీ సైనికుల సమాఖ్య ఆధ్వర్యంలో స్పందన హాల్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ధర్నా చేయడం జరుగుతోందన్నారు. అక్కడ జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం మాజీ సైనికులకు అన్యాయం చేస్తోందన్నారు. మిలిటరీ సర్వీస్ పే, డిజేబిలిటీ పింఛన్ అన్ని ర్యాంకులకు ఒకేలా ఉండాలని, సైనిక వితంతువుల పింఛన్ ఏడు సంవత్సరాల తరువాత సాధారణ కుటుంబ పెన్షన్‌గా చేస్తున్నారని, దీనివల్ల వీర నారీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఎస్ తీసుకున్న వారికి కూడా ఓఆర్ఓపీ-2 స్థానం కల్పించాలని, పే-పెన్షన్ రివిజన్ కమిటీలో జేసీవో, వోఆర్‌లను కూడా చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో జిల్లా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులు బి.సంజీవరావు, టి.కష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ ఎస్.రామారావు, మహిళా సెక్రటరీ పి.పద్మావతి, జాయింట్ సెక్రటరీ పి.మురళీధర్ రావు, అడ్వయిజర్లు కె.కన్నారావు, ఎస్.లక్ష్మణరావు, ఫైనాన్షియల్ అడ్వయిజర్లు ఎ.వి.జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

అక్రమం బయటపడుతుందనే యువకుడ్ని చంపేశారు

- హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అక్రమ మైనింగ్‌పై సీబీడీ దర్యాప్తు చేయిస్తాం
- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అక్రమ మైనింగ్ బయటపడుతోందనే ఉద్దేశంతోనే పొందూరు మండలం వీఆర్ గూడెంకి చెందిన గణేష్ గాయత్రి స్టోన్‌క్రషర్‌లో పనిచేస్తున్న 20 ఏళ్ల యువకుడు బగాది మణికంఠను గతనెల 30వ తేదీన చంపేసి సంబంధిత యజమానులు ప్రమాదంగా చిత్రీకరించారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్రప్రధానకార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ (నాని) అన్నారు. మణికంఠను చంపేసిన హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేనంబర్ 137లో కొండపోరంబోకులో 400 ఎకరాల్లో మూడేళ్లుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నా మైన్స్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కొండ చుట్టూ వెంకటదుర్గ, గణేష్‌గాయత్రి, శ్రీనివాస స్టోన్‌క్రషర్లు ఉన్నాయన్నారు. అయితే గణేష్ గాయత్రి స్టోన్‌క్రషర్‌ను తెలుగుదేశం పార్టీకి చెందిన కూన రవికుమార్, కూన ప్రమీల, కూన రాజేష్, చింతాడ వాసు, చింతాడ సింహాచలం, చోళ్ల విశ్వేశ్వరరావు, చోళ్ల చిన్నప్పడు, చోళ్ల శ్రీను పేరిట నడిపిస్తున్నారన్నారు. ఇందులో పనిచేస్తున్న మణికంఠకు అక్రమమైనింగ్ విషయం తెలియడంతో ఎక్కడ బయట పెట్టేస్తాడోనన్న అనుమానంతో హత్యచేసి మృతదేహాన్ని రోడ్డుపై పడేసి ప్రమాదంగా చూపించడం దారుణమన్నారు. మార్చి 30వ తేదీన హత్య జరగ్గా.. అక్రమమైనింగ్ అని తెలియడంతో సంబంధిత అధికారులు ఏప్రిల్ ఒకటో తేదీన తనిఖీలు చేపట్టి 11 క్యూబిక్ మీటర్లు తవ్వారని నోటీసులు ఇస్తామని, జరిమానా వేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ 15 నుంచి 20 ఎకరాల్లో గ్రావెల్ తవ్వుకుంటూ పోతే చట్టపరమైన చర్యలు తీసుకోకపోకపోవడం దారుణమన్నారు. క్రషర్ నిర్వాహకుల సమక్షంలో యువకుడి మృతదేహానికి పంచనామ నిర్వహించడం తగదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యత గల వ్యక్తిగా ఉన్న కూన రవికుమార్ అండ్ కో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చూస్తు ఊరుకోమన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని.. ఘటనపై సీబీడీ దర్యాప్తు చేయిస్తామన్నారు. నీతిమాలిన, హత్యారాజకీయాలు చేసి మనుగడ సాగించుకుంటామంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో పనికిరాదన్నారు. ఈ నెల 5వ తేదీన స్పీకర్ తమ్మినేని సీతారాం అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తారని..అలాగే యువకుడి హత్యకు కారణాలు తెలుసుకుంటారని వెల్లడించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, పొందూరు మార్కెట్‌కమిటీ చైర్మన్ బాడాన సునీల్, మండలపార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్, కనపల తేజ పాల్గొన్నారు.

ఆ కుటుంబానిది విష సంస్కృతి

- వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సాయికృష్ణ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాశీబుగ్గ: పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ, టీడీపీ నాయకురాలు గౌతు శిరీషా, ఆమె భర్త యార్లగడ్డ వెంకన్నచౌదరిది విష సంస్కృతని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ అన్నారు. వెంకన్నచౌదరిది తుపాకీ పక్కన పెట్టుకుని మాట్లాడే తత్వమన్నారు. పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ వివాదాలకు సంబంధించి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై వీరంతా నిందలు వేయడం తగదన్నారు. మాటమాటకు పశువుల మంత్రి అని శిరీషా విమర్శిస్తోందని.. ఆమెకు పశువైద్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శిరీషా ఆరోగ్యపరిస్థితి బాగోలేదని.. ఆమెను తండ్రి శివాజీ, భర్త వెంకన్న చౌదరిలు ఆస్పత్రిలో చూపించాలన్నారు. ఆమె తీరు మారకపోతే మహిళలచే బుద్ధి చెప్పిస్తామన్నారు. 2014లో శివాజీ అల్లుడు భూదందాలు చేసి బినామీల పేరుతో వ్యవహారం నడిపించారన్నారు. అయితే అందులో భాగంగానే టీడీపీ నాయకులపై దాడి జరిగితే మంత్రి చేయించారనడం తగదన్నారు. వెంకన్న చౌదరి కార్యకర్తలు, వ్యాపారులు, నాయకులతో మాట్లాడేటప్పుడు పక్కనే తుపాకీ పెట్టుకుని ఉంటారన్నారు. అలాంటి వ్యక్తి సంస్కృతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పలాస పట్టణ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షులు సనపల సింహాచలం మాట్లాడుతూ.. రాజకీయాలు హుందాతనంగా చేయాలితప్పా అక్కసుతో కాదన్నారు. శిరీషా తాత, తండ్రి చేయలేని అభివృద్ధి మంత్రి అప్పలరాజు చేస్తుంటే ఓర్చుకోలేక బురద జల్లుతున్నారన్నారు. మున్సిపల్ స్పోక్స్‌పర్సన్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ.. తాత ఆస్తులు సంపాదించడం నేర్పిస్తే.. తండ్రి దాచుకోవడం నేర్పించారని శిరిషానుద్దేశించి అన్నారు. ఇప్పుడు బినామీలతో కబ్జాలు చేసి వారిపై దాడులు జరుగుతుంటే తెగ ఫీలవుతున్నారన్నారు. మంత్రి అప్పలరాజు ప్రత్యేక స్పందన ఏర్పాటు చేసి తన నిజాయితీని చాటుకున్నారన్నారు. అటువంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టమన్నారు. కారంచేడు రాజకీయాలు, కీచులాటలు ఇక్కడ వద్దని హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ విప్ శంకర్‌పండా, నాయకులు చింతాడ మాధవరావు, బమ్మిడి సంతోష్, డబ్బీరు భవానీశంకర్, మార్పు యుగంధర్, దువ్వాడ రవి, కొర్ల సంతోష్, బళ్ల శ్రీను పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక తదితరులు

మెళియాపుట్టి: క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. పెద్దమడి కళాశాల మైదానంలో ఎస్పీ కప్ పేరిట వారం రోజులు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. విజేతలకు సోమవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామీణ యువతను చైతన్య పరచడానికే ఇటువంటి టోర్నమెంట్లను నిర్వహిస్తున్నామన్నారు. యువకుల్లో క్రీడాస్ఫూర్తి పెరగాలన్నారు. గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు. క్రికెట్‌లో విన్నర్‌గా పాతపట్నానికి చెందిన లోకల్ బాయ్స్ జట్టు, రన్నర్‌గా ఆదివాసీ టీం నిలిచాయి. వాలీబాల్‌లో విన్నర్‌గా లేజీ హెడ్స్, రన్నర్‌గా టీం బాయ్స్, కబడ్డీలో మెళియపుట్టి జట్టు నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఏఎస్పీ విఠలేశ్వరరావు, డీఎస్పీ శివారెడ్డి, పలాస, పాతపట్నం సీఐలు శ్రీనివాసరావు, వినోద్‌బాబు, ఎస్సైలు రాజేష్, కామేశ్వరరావు పాల్గొన్నారు.

మే1 నుంచి క్రీడాశిక్షణ శిబిరాలు

శ్రీకాకుళం న్యూకాలనీ: వేసవి క్రీడా శిక్షణ శిబిరాల (సమ్మర్ కోచింగ్)కు సన్నాహాలు మొదలయ్యాయి. సమ్మర్ కోచింగ్ క్యాంపులను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ సౌజన్యంతో డీఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లాలో 50 కేంద్రాల వేదికగా మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు శిబిరాలను నిర్వహించనున్నారు. 16 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు కోచింగ్ క్యాంప్‌లలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లకు సంబంధించిన వివరాలకు శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ) కార్యాలయాన్ని సంప్రదించాలని డీఎస్ఏ సీఈఓ బీవీ ప్రసాదరావు సూచించారు. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎస్.రవి (సెల్: 98660 98642)ని సంప్రదించాలన్నారు.

గర్భిణికి చుక్కలు చూపించారు!

- టెక్కలి జిల్లా ఆస్పత్రి సిబ్బంది నిర్వాకం
- '108' వాహనంలో ఆడ బిడ్డ జననం

టెక్కలి రూరల్: వైద్యఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్‌స్థాయి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో కొంత మంది సిబ్బంది వ్యవహారశైలి వైద్యశాఖకు మచ్చతెచ్చేలా ఉంటుంది. దీనికి టెక్కలి జిల్లా ఆస్పత్రిలో చోటుచేసుకున్న ఘటనను ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రసవ వేదనతో ఆశ కార్త సాయంతో ఆస్పత్రికి వచ్చిన గర్భిణికి టెక్కలి ఆస్పత్రి సిబ్బంది చుక్కలు చుపించారు. దీనికి సంబంధించి ఆశకార్యకర్త నిరుపమ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మందస మండలం హంన్నాలి గ్రామానికి చెందిన గర్భిణి దేవకి నాయక్ పురిటినొప్పులతో హరిపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. అయితే అక్కడ వైద్య సిబ్బంది ఆమెను పరీక్షించి పరిస్థితి బాగోలేదని చెప్పి టెక్కలి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. దీంతో దేవకి నాయక్‌ను తీసుకుని ఆశవర్కర్ ఎం.నిరుపమ ఆదివారం అర్ధరాత్రి 12.45 గంటలకు టెక్కలి వచ్చారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు ఉద్యోగులు గర్భిణిని బెడ్డుపై పడుకోబెడితే ప్రసవం చేస్తామని చెప్పారు. అయితే ఇంతలో ఓ హెడ్‌నర్సు అక్కడి వచ్చి ఎక్కడ నుంచి వచ్చారు? ఈ సమయంలో ఇక్కడకు ఎందుకు తెచ్చారు? ఇక్కడ వైద్యం చేయలేమని.. ఆమె పరిస్థితి బాగోలేదని, రక్తం కూడా సరిపోయినంత లేదని, బీపీ కూడా ఎక్కువ ఉందంటూ వైద్యం చేయకుండా ఇబ్బంది పెట్టినట్టు ఆశవర్కర్ చెప్పారు. ఎక్కడ నుంచి వచ్చారని అడగగా హరిపురం నుంచి అని చెప్పగా ఇలాంటి కేసులన్నీ పలాస, హరిపురం నుంచే వస్తాయని అనడంతోపాటు తిన్నగా శ్రీకాకుళం తీసుకొని వెళ్లిపోవాలని నోటికి వచ్చినట్లు తిట్టారని వాపోయింది. అర్ధరాత్రి 1.45 గంటలకు అక్కడ నుంచి శ్రీకాకుళం రిఫర్ చేయడంతో ఏడ్చుకుంటూ 108 వాహనంలో శ్రీకాకుళం బయలుదేరినట్టు వివరించారు.

ఆడబిడ్డకు జననం

తాము పడుతున్న బాధను చూసి 108 సిబ్బంది ధైర్యం చెప్పారని ఆశవర్కర్ తెలిపారు. నరసన్నపేట దాటే సరికి ప్రసవ నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ జగదీశ్వరరావు సాయంతో సపర్యలు చేయగా దేవకి నాయక్ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను రిమ్స్‌లో చేర్చినట్టు చెప్పారు. ఈ విషయాన్ని టెక్కలి ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.సూర్యారావు వద్ద ప్రస్తావించగా ఆదివారం అర్ధరాత్రి గర్భిణి రావడం వాస్తవమేనన్నారు. అయితే ఇంత విషయం జరిగినట్లు తన దృష్టికి రాలేదని చెప్పారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకుంటామన్నారు.



108 వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన దేవకి నాయక్, ఆశకార్యకర్త నిరుపమ, ఈఎంటీ జగదీశ్వరరావు